


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

బుధవారం 8 జూలై 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2




## సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలి






భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం.

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు మంగళ వారం జిల్లా పరిధిలోని సైబర్ వారియర్ పోలీస్ సిబ్బందికి "సైబర్ క్రైమ్ వర్టికల్ ట్రైనింగ్"పేరిట ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ శిక్షణకు హాజరైన సైబర్ వారియర్స్ ఉద్దేశించి మాట్లాడి, పలు కీలక దిశా నిర్దేశాలు చేశారు. సైబర్ నేరాల బారిన పడి పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల సిబ్బంది మానవతాదృక్పథంతో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. బాధితులు ఆర్థికంగా నష్టపోయిన డబ్బును ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, వీలైనంత త్వరగా తిరిగి వారికి అందేలా కృషి చేయాలన్నారు. జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బందితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, సాంకేతికత సహాయంతో సైబర్ మోసగాళ్లను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా ముఖ్యమైన సాంకేతిక అంశాలపై, జాతీయ స్థాయి యాప్ అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి లు లేదా వ్యక్తిగత గుర్తింపు వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పవద్దని కోరారు. మొబైల్స్, ఈమెయిల్స్‌కు వచ్చే తెలియని లింకులు, సందేశాలకు స్పందించి డబ్బులు పంపవద్దని హెచ్చరించారు. బ్యాంక్ అధికారులు ఎన్నడూ ఫోన్ చేసి ఖాతా వివరాలు అడగరని గుర్తుంచు కోవాలన్నారు. ఉచితాలు, లాటరీ బహుమతులు, తక్కువ ధరకే వాహనాలు/వస్తువులు ఇస్తామనే ప్రకటనల వెనుక సైబర్ మోసగాళ్లు ఉంటారని గ్రహించాలన్నారు. అధికారుల పేరుతో, ప్రముఖ వ్యక్తుల పేరుతో నకిలీ ఖాతాలు తెరిచి ఫోటోలు పెట్టి ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం, వాట్సప్ వంటి వాటిల్లో ఖాతాలు తెరిచి ప్రజలకు సందేశాలు పంపిస్తారు ఇలాంటి నమ్మవద్దు డబ్బులు పంపించవద్దు అని కోరారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ నరసింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, టేక్ టీం రాజశేఖర్, సైబర్ వారియర్స్ ఉన్నారు.




## ఓటర్ల సందేహాల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు



భానుపురి/ సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఎదురయ్యే సందేహాలను తీర్చేందుకు, ఎన్యుమరేషన్ ఫారమ్ నింపే విధానంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. 2002 ఓటరు జాబితాలో వివరాల పరిశీలనతో పాటు ఇతర సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి ఈ కేంద్రం నిరంతరం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు లేదా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేయాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది. కలెక్టరేట్ ఆఫీస్ హెల్ప్‌డెస్క్: 6281492368,బి. భరత్ (డి.టి. ఎలక్షన్): 9573085943, కె. రణదీప్ (ఐటీ సపోర్ట్): 9059170790, వివరాలు ధృవీకరించుకోవాలి. జిల్లాలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా 2002 ఓటరు జాబితాలో తమ వివరాలు ఎలా ఉన్నాయో చూసుకోవాలని, ఎన్యుమరేషన్ ఫారమ్‌లను తప్పులు లేకుండా నింపేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

## చేనేత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తా





-చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గండూరి రమేష్

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి సభ్యులందరినీ కలుపుకొని కృషి చేస్తానని చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గండూరి రమేష్ అన్నారు. ఇటీవల జరిగిన సూర్యపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు మంగళవారం కార్యాలయంలో సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గండూరి రమేష్, ఉపాధ్యక్షులుగా చిలివేరు నరసింహారావు, కార్యదర్శిగా భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముషం హరిప్రసాద్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి షేక్ బాజీ తెలిపారు. అనంతరం డైరెక్టర్ల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా గండూరి రమేష్ బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు, డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ముషం యాదమ్మ, విడం నీరజ, పెద్ది శ్రీనివాస్, యాలగందుల లక్ష్మయ్య, యాలగందుల సాయి నేతతో పాటు సంఘ నాయకులు కడారి బిక్షం, బాల్నే మల్లయ్య, యాలగందుల సుదర్శన్, దూలం నగేష్, ఎస్.రాములు, తదితరులు ఉన్నారు.

## ఆటో కార్మికులు నిబంధనలు పాటించాలి






భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐగా నూతనంగా నియామకమైన యాదవేందర్ రెడ్డి ని మంగళవారం బి ఆర్ టి యు జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా భోకేతో సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ యూనిఫామ్ ధరించాలన్నారు. క్యూఆర్ కోడ్ కూడా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ లైసెన్సు కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలు అతిక్రమించినచో వెయ్యి నుండి 1500 రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు కుర్రి సైదులు, పట్టణ కమిటీ అధ్యక్షులు చింతకాయల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె అహ్మద్,ఉపాధ్యక్షులు గుండె వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమళ్ళ లింగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పి.శ్రీను ముదిరాజ్, సహాయ కార్యదర్శి నాశన బోయిన వెంకన్న, పడిశాల శేఖర్ ,సుందరయ్య నగర్ అడ్డ నాయకులు ఉపేందర్, చింతల వెంకయ్య, మన్నె వీరస్వామి, లింగమల్లు, నాని, సంతోష్, ఎస్.కె మహిముద్, నాగరాజు, పోస్ట్ ఆఫీస్ అడ్డా వీరయ్య, మాంగల్య అడ్డ వెంకన్న, పాండు, రఫీ, రాజు, మల్లయ్య, బత్తుల మట్టయ్య, రాపర్తి రాజు, భీమన బోయిన వీరబాబు, రుద్ర నరసింహ, మల్లేష్ , డి వెంకన్న,డీమార్ట్ అడ్డా రాజ్ కుమార్, సైదులు , జమ్మిగడ్డ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్ నియామకం



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్ నియామకమయ్యారు. మంగళవారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు నియామక పత్రం అందజేశారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నులు పొందుతున్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, శ్రీ వాసవి సేవాసమితి సభ్యులుగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరి నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్ నాయకులు ఉప్పల సత్యనారాయణ గుండా వెంకన్న, ఓరుగంటి రామమూర్తి ,మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా బుద్ధ శ్రీనివాసు గుప్తా నియామకం



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గా సూర్యాపేట కు చెందిన యువ వ్యాపారవేత్త, జర్నలిస్ట్, సమాజ సేవకులు బుద్ద శ్రీనీవాసు గుప్త నియామకమయ్యారు. ఈ మేరకు మంగళ వారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. వీరు వాసవి క్లబ్, శ్రీ వాసవి సేవాసమితి పలు స్వచ్ఛంద సంస్థలు సేవలు అందిస్తున్నారు. వీరి నియామకం పట్ల శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్ , గౌరవ సలహాదారులు మిట్టపల్లి రమేష్ లు ఉన్నారు..

## రాజ్యాధికార సాధనే టీఆర్పీ లక్ష్యం

భానుపురి /సూర్యాపేట టౌన్



తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఆధ్వర్యంలో భువనగిరిలో నిర్వహించిన తొలి తెలంగాణ రాజ్యాధికార మహాసభను విజయవంతం చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సూర్యపేట జిల్లా కేంద్రంలో టిఆర్పి పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మెజారిటీ వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రాజ్యాధికారాన్ని సాధించడమే టీఆర్పీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఆధిపత్య వర్గాలు ఆక్రమించిన భూములను పేదలకు అందించేందుకు పార్టీ కార్యాచరణ చేపడుతుందని పేర్కొన్నారు. సభలో తీసుకున్న తీర్మానాలను గ్రామ గ్రామాన, గల్లీ గల్లీకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం సాధించడంలో మహిళలు, యువత కీలక పాత్ర పోషించాలని, ప్రతి కుటుంబానికి టీఆర్పీ సిద్ధాంతాలను చేరవేయాలని సూచించారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఈ సభను తమ ఆత్మగౌరవ సభగా భావించి పెద్ద సంఖ్యలో పాల్గొనడం పార్టీకి మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ప్రకటించిన లక్ష్యాలను ప్రజల సహకారంతో అమలు చేస్తామని, మెజారిటీ వర్గాలకు రాజ్యాధికారం సాధించే వరకు టీఆర్పీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరులు సభ విజయవ ంతానికి అందించిన సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భువనగిరి సభ భవిష్యత్తు పోరాటాలకు బహుజన రాజ్యాధికారానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. బహుజనుల రాజ్యాధికారం కొరకు సామాజిక న్యాయం, సాధికారత సాధించేందుకు బహుజనులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నారాయణ దాసు కవిత, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరాల రమేష్ యాదవ్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్, బొమ్మ గాని సైదులు, మామిడి శోభన్, బోడపట్ల మధు గౌడ్, లింగాల సైదులు, భారీ ఖాన్, వట్టె లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల జీవితాల్లో వెలుగును నింపిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

భానుపురి/సూర్యాపేట టౌన్

మాదిగల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఈ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజయ్యమాదిగ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆఫీసు వద్ద ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సామాజిక పరివర్తకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ ఈ సమాజంలో కుల వ్యవస్థకు గురవుతూ అనేక అవమానాలు ఎదుర్కొన్నటువంటి ఎస్సీ 59 ఉపకులాల్లో రాజ్యాంగ ఫలాలు సమానంగా అందట్లేవని మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు 1994 జులై 7 తారీఖున ప్రకాశం జిల్లా ఈదుముడి 20 మంది యువకులతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి నేటికీ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ ఉద్యమం ద్వారా ఎస్సీ 59 ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక ,సామాజిక ,రాజకీయ రంగాల్లో సమాన వాటా రావాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో



అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ ఫలితాలు అనుభవించటం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ సంస్థ ద్వారా మానవ హక్కుల కోసం, ఆరోగ్యశ్రీ పథకం మహిళల ఆత్మగౌరవం కోసం ఎస్సీ ఎస్టీ ఉద్యోగాల్లో ప్రమోషన్ల రిజర్వేషన్ కోసం, ముస్లింల ఆత్మగౌరవ మహా ప్రదర్శన ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కోసం, తెల్ల రేషన్ కార్డుల కోట పెంపు కోసం తెలంగాణ అమరవీరుల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పోరాటాలు అనేక ఫలితాలు సాధించిన చరిత్ర పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం సాధించామన్నారు. అదేవిధంగా ఈ సందర్భంగా చీకటి బ్రతుకులకు వెలుగులు నింపిన మాదిగల ప్రత్యక్ష దైవం మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని 25వ వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని అన్నారు. ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోర శబరి, సాయి, శివరాజు బోయిన సాయి, కోడి రాజేష్, నాగరాజు, వెన్నెల, రమణ, గౌతమ్, వెంకన్న, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్ధన చారి, సిహెచ్ శంకర్, నిస్సి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకునికి అరుదైన గౌరవం



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా యువ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బెలిదే శ్రీనివాసులు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. వీరు గతంలో ఇంటర్నే షనల్ వైశ్య ఫెడరేషన్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, గౌరవ సలహాదారులు మిట్టపల్లి రమేష్ , కర్నాటి సురేందర్, సోమా వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమా ప్రవీణ్ కుమార్, షీలా శంకర్ , తల్లాడ రాము, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో పోలీస్, బాధితులకు బరోసా

భానుపురి/మునగాల

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం ఉదయం మునగాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నిర్వహణ, ఫిర్యాదులపై పోలీసు సేవలు, బాధితులతో పోలీసు వ్యవహరించి తీరు, రికార్డ్ నమోదు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితునికి భరోసా కల్పించే విధంగా రిసెప్షన్ సెంటర్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల స్థితిగతులు, సాంకేతికత సద్వినియోగం, సీసీ కెమెరాలు నిర్వహణ, సమస్యాత్మక వ్యక్తుల రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. సిబ్బంది పనితీరు, సేవల్లో సామర్థ్యం అంశాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిరంతరం గస్తీ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీసు




సేవలో పనితీరును ప్రతి సిబ్బంది మెరుగుపరుచుకుని ఆధునిక పోలీస్ అనుసరిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారిపై రాత్రింబవళ్లు పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహిస్తుందని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిగా వచ్చిందని వీటికి పాల్పడే వారిని ఉపేక్షించమని అన్నారు. ఎస్పీ వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఏ ఎస్ఐ రత్నం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి మహిళా కమిటీ ఎన్నిక

భానుపురి /వనపర్తి

శ్రీ వాసవి సేవాసమితి వనపర్తి మహిళా కమిటీ ని ఏర్పాటు చేసినట్లు శ్రీ వాసవి సేవాసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి వనపర్తి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గా నాగుబండి రాణి కార్యవర్గ సభ్యులుగా కే .సునీత, ఇల్లందుల వరలక్ష్మి నీ నియమించినట్లు తెలిపారు. త్వరలో శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి పూర్తి కమిటీ ని వేసి ప్రమాణ స్వీకారానికి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియామకమైన మహిళలు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి ద్వారా చేయు సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టికి ధన్యవాదాలు తెలిపారు.





